క్లుప్తంగా

పిచ్చిమొక్కల తొలగింపు



సాక్షి స్పందన

సంగెం : 'ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు' హెడింగ్‌లో 'అటెన్షన్ ప్లీజ్' శీర్షికలో 'సాక్షి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను ట్రాన్స్‌కో ఏఈ మధుసూదన్ సందర్శించి తొలగింపజేశారు.

బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం



దుగ్గొండి : మండలంలో బొడ్డెమ్మ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం బతుకమ్మ పండుగకు ముందు బొడ్డెమ్మ ఆడటం ఆనవాయితీ. ఈ క్రమంలో మహిళలు పుట్టమన్ను తెచ్చి ఏడు అంతస్తులు ఉండేలా చెక్కపీటపై బొడ్డెమ్మను తయారు చేశారు. సాయంత్రం పూలతో అలంకరించి బొడ్డెమ్మ ఆడతారు. నాచినపల్లిలోని రావుల కవిత నివాసంలో బొడ్డెమ్మను ఘనంగా పూజించారు. మహిళలు, యువతులు, బాలికలు బొడ్డెమ్మ.. బొడ్డెమ్మా కోల్.. అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ సందడి చేశారు.

నిష్ఠతో పూజించాలి



గీసుగొండ : భక్తులు నాగేంద్రస్వామిని నిష్ఠతో పూజించాలని అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు కోరారు. మండలంలోని ఊకల్‌లోని నాగేంద్రస్వామి ఆలయంలో భక్తులు సోమవారం మాలధారణ చేశారు. ఈ సందర్భంగా భక్తులతో అర్చకుడు సుదర్శనాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మాలధారణ చేసిన భక్తులు 41 రోజులపాటు నిష్ఠతో పూజలు చేయాలని సూచించారు. నాగుల చవితి రోజున భక్తులు ఆలయంలో మాలవిరమణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీహర్షచార్యులు పాల్గొన్నారు.

సన్మానం



ఖానాపురం : పశు వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మిని గోపాలమిత్రలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడారు. గోపాలమిత్రలు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ అనిల్, గోపాలమిత్రలు మాజిద్, లక్ష్మినారాయణ, నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నర్సంపేట రూరల్ : వరి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) కృష్ణ కుమార్ కోరారు. నర్సంపేట మండలంలోని గురిజాలలో వరి పంటలను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా చెన్నయ్య



వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల చెన్నయ్య యాదవ్‌ను బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. హైదరాబాద్‌లో చెన్నయ్యకు సోమవారం నియామక పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక బలోపేతమే సంకల్పం

● వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మదర్ తెరిస్సా మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ సోమవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా తోడ్పాటు అందించాలని చెప్పారు. మండలానికి ఇచ్చిన టార్గెట్ నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ సంఘాలకు కార్యాలయాలను మంజూరు చేసే దిశగా కృషి చేస్తామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన పౌల్ట్రీ మదర్ యూనిట్, మెడికల్ షాప్, ఐస్ క్రీమ్ కంపెనీలను ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ రేణుకాదేవి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్‌నాయక్, డీపీఎంలు దయాకర్, సరిత, భవానీ, సీఐ రాజగోపాల్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, లత, సంధ్య, భాగ్యలక్ష్మి, కరుణ, సీసీలు కాంతయ్య, రమాదేవి, రవీందర్, రాజు, సుధాకర్, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నెక్కొండ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి చెక్కులు సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తోందని చెప్పారు. పేదలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ పథకాలు వర్తింపజేస్తామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కేవీ.సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, మాదాటి శ్రీనివాస్, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ అన్వర్ పాషా, రావుల మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అన్ని వర్గాలకు న్యాయం

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

సంగెం : కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దతండకు చెందిన 30 బీఆర్‌ఎస్ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోత్ భిక్షపతి ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి సమక్షంలో హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం అందిస్తుండడంతో పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని చెప్పారు.

ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



నర్సంపేట రూరల్ : పల్లెల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్ చెప్పారు. నర్సంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఇంటి, నల్లా, ఇతర పనులను నూరు శాతం వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓలు రామ్మోహన్, సునీల్‌కుమార్, రవి, శ్రీధర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ హయాంలోనే సుపరిపాలన'



నర్సంపేట : సభ్యత్వం ఇస్తున్న నాయకులు

నర్సంపేట : బీజేపీ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. పార్టీ సభ్యత్వాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి నమోదు చేయించాలని సూచించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ రాజారాం, బాదం రంజిత్, మాదారపు సుజిత్, తదితరుల సభ్యత్వాన్ని నమోదు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భానోతు వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, పట్టణ కౌన్సిలర్ బోడ గోల్యా, మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని అనంతారం, కొంకపాక, ఏనుగల్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడారు. దేశంలో సభ్యత్వాన్ని 29 కోట్లకు తీసుకెళ్లే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతంగౌడ్, కొండేటి సత్యం, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, నాయకులు అరకావత్ వినోద్, బొట్ల మధు, చీమల భిక్షపతి, చీమల చంద్రయ్య, దొమ్మటి వీరస్వామి, బత్తిని జలంధర్, యోగా సుధాకర్, గోనె సంపత్, పోలోజు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని నార్లవాయిలో సభ్యత్వ నమోదు చేపట్టగా బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ మాట్లాడారు. దేశ రక్షణ కోసం బీజేపీలో చేరాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అవగంటి సతీశ్, నాయకులు లక్క శ్రీనివాస్, నాతి అనిల్, బూర రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో నాయకత్వ లక్షణాలు



సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్

నర్సంపేట : ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరిన క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలిపారు. పట్టణంలోని ఆ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కళాశాలలో రెండు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరి సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.రాంబాబు, డి.సంధ్య మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ చారిత్రక నేపథ్యాన్ని, ప్రాధాన్యతను వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ సేవలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య, పరీక్షల నియంత్రణాధికారి కమలాకర్, అధ్యాపకులు రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లీడ్ లైబ్రరీలో లా కళాశాల విద్యార్థుల అధ్యయనం

నర్సంపేట : పట్టణంలోని లీడ్ లైబ్రరీని హనుమకొండకు చెందిన ఆదర్శ లా కళాశాల విద్యార్థులు సోమవారం సందర్శించి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీలో అందుతున్న సేవలను గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల శోభారాణి–రవికుమార్ దంపతులు వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. లీడ్ ఫౌండేషన్, ఆదర్శ లా కళాశాల విద్యార్థులు సమన్వయంతో కొంత కాలంగా వివిధ పాఠశాలల్లో పోక్సో, తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అనంతరం మంగళవారిపేటలోని జెడ్పీ స్కూల్ విద్యార్థులకు షూ అందజేశారు. కార్యక్రమంలో లా కళాశాల విద్యార్థులు అర్జున్, అనూష, బాలకృష్ణ, పవన్, వాహెద్, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి



నల్లబెల్లి : మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



నర్సంపేట : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నల్లబెల్లి : హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. విశ్వవిద్యాలయ పేరు మార్పు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని చెప్పారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గంగిశెట్టి నాగభూషన్, కోశాధికారి మనోహర్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు రవీందర్, సామాజిక కార్యకర్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : తెలంగాణ విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మాధవశంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి పబ్బ రమేష్, కోశాధికారి బాలభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దని కోరుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పోశెట్టి, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు కృష్ణమూర్తి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మహిళల భాగస్వామ్యం కీలకం



వర్ధన్నపేట : విజేతను సన్మానిస్తున్న వెంకటరమణ



రాయపర్తి:సెల్ఫీ పాయింట్ ప్రారంభిస్తున్న అధికారులు

వర్ధన్నపేట : పల్లెలు స్వచ్ఛతతో ఉండేలా చూడడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. మండల కేంద్రంలో గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు, వీఏఓలకు సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. మహిళలకు పాటల పోటీలు ఏర్పాటు చేసిన ప్రతిభ కనబర్చిన ఎస్వీపీ, సీఆర్పీ మహబూబా, అరుణ, స్వరూప, శోభ, తదితరులకు శాలువాలు కప్పి సన్మానించారు. అలాగే నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ వెంకటరమణ మాట్లాడారు. మహిళలందరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం వేణు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, సీసీలు గోలి కొమురయ్య, రమేశ్, అనిల్, స్వామి, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు, ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. బస్టాండ్ గోడలపై మంచినీటి క్లోరినేషన్, తడిచెత్త, పొడిచెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, తదితరాలపై బొమ్మలు వేయించడంపై ఎంపీఓ కూచన ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్, వెంకటేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విరాళం

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలోని రంగనాయకులస్వామి గుట్ట ఆవరణలో చేపట్టిన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కరిమిళ్ల భద్రమ్మ–స్వామిరావు దంపతుల కుమారులు రాజేశ్–అనిత, దయాకర్ రావు–రజిత దంపతులు సోమవారం రూ.30 వేల 116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ బాధ్యులు సన్మానించారు. దాతలు విరాళాలు అందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

మహిళల ఉన్నతే 'సర్వోదయ' ధ్యేయం

● ఆర్గనైజేషన్ కార్యదర్శి దామోదర్



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్

గీసుగొండ : మహిళల ఉన్నతే సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ధ్యేయమని కార్యదర్శి పల్లెపాడు దామోదర్ తెలిపారు. మండలంలోని గంగదేవిపల్లిలోని ట్రైనింగ్ సెంటర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పిస్తున్నట్టు తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో మహిళలను చైతన్యవంతం చేయడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలకమన్నారు. సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై అధికంగా పడుతోందని చెప్పారు. గ్రామాల్లో మద్యపాన నిర్మూలనకు మహిళా సంఘాల సాయంతో ఉద్యమించాలని తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ డేబొరా, శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి, సర్వోదయ సంస్థ సభ్యులు కవిరాజ్, ఇందిర, రవీందర్, అక్తర్, సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి, సూపర్‌వైజర్లు అరుణ, సువర్ణ, లలిత, మాధవి, స్వప్న, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

దుగ్గొండి : విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నర్సంపేట మెడికల్ కాలేజీ ఇన్‌చార్జ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళి సూచించారు. మండలంలోని గిర్నిబావిలోని ఎంజేపీ బాలుర గురుకుల విద్యాలయలో ఆ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో సుమారు 480 మంది విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రొఫెసర్ మురళి మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లెక్కల అరుంధతి, వైద్యులు విజయపాల్, అర్చన, మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జన వికాస సంస్థ ఆధ్వర్యంలో..

వర్ధన్నపేట : మండలంలోని కోనాపురంలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండకు చెందిన శ్రీలక్ష్మి నర్సింహ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. గైనకాలజీ వైద్యనిపుణుడు డాక్టర్ విశ్రుత్ పలువురిని పరీక్షించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి రాణి మాట్లాడారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అంగన్‌వాడీ టీచర్ మంజుల, యువజన సభ్యులు సతీశ్, నిఖిల్, అజయ్, ప్రదీప్, నిశాంత్, మున్నా, బన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో గణిత అధ్యాపక పోస్టు కోసం అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ సునిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుంచి 12వ తరగతి వరకు గణితం బోధించడానికి ఎమ్మెస్సీ, బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు సర్టిఫికెట్లతో ఈనెల 26న ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. అవర్లీ ప్రాతిపదికన పోస్టును భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

కమిటీ ఎన్నిక

రాయపర్తి : స్థానిక ఆటో యూనియన్ టౌన్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, అధ్యక్షుడిగా బషీర్, ఉపాధ్యక్షులుగా గుగులోతు వెంకటేశ్, రామంచ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పీరని రవీందర్, కోశాధికారిగా షకీల్, గౌరవ సలహాదారులుగా గాలీబు సాంబయ్య, మోయినోద్దీన్, రఫీ, మండల కమిటీ బాధ్యుడిగా చందు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా మేరుగు అనిల్, ఐత క్రాంతి, జాటోతు తిరుమలేశ్, మంద రాజు, మహమూద్ ఎన్నికయ్యారు.

స్టూడియోల్లో ధరల పెంపు

పర్వతగిరి : ఫొటోస్టూడియోల్లో ధరలు పెంచుతున్నట్టు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి, రాజు తెలిపారు. మండల కేంద్రంలో ఫొటోస్టూడియోలను సోమవారం బంద్ చేశారు. ఈ సందర్భంగా రవి, రాజు మాట్లాడారు. ఫొటోలకు సంబంధించిన క్యాట్రిడ్జ్, ఇతర ముడిసరుకుల ధరలు పెరిగిన క్రమంలో ధరలు పెంచుతున్నట్టు తెలిపారు. పెరిగిన ధరలు నేటి (మంగళవారం) నుంచి అమలు అవుతాయన్నారు. సమావేశంలో కోశాధికారి నవీన్, సభ్యులు గౌస్, ఆనంద్, రవీందర్, ఈర్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంపాక్ట్ శిక్షణలో ప్రతిభ

ఖానాపురం : ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీల్లో భూపాలపల్లిలో జరిగిన ఆఫ్‌లైన్ తరగతుల్లో మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన సిరికొండ అనిల్‌కుమార్ ప్రతిభ చాటారు. ఇంపాక్ట్ మోటివేషనల్ ఫౌండర్ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో 'ఇంటికో స్పీకర్–ఊరికో ట్రైనర్' నినాదంతో పలువురిని తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బెస్ట్ ప్రొఫెషనల్ ట్రైనర్‌గా సిరికొండ అనిల్‌కుమార్ ప్రతిభ చాటి సర్టిఫికెట్ అందుకున్నారు. అనిల్‌ను గ్రామస్తులు అభినందించారు.

అవగాహనతోనే ఎయిడ్స్‌కు చెక్

వర్ధన్నపేట : అవగాహన పెంచుకోవడం ద్వారా ఎయిడ్స్‌కు చెక్ పెట్టొచ్చని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ శాంతారాజ్ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలోని ప్రతిఒక్కరికీ ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష తగదన్నారు. ఎవరైనా వివక్షకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎయిడ్స్ బాధితులు ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలు తీసుకోవాలని చెప్పారు. ఎవరికైనా సమస్యలు ఉంటే 1097కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ అవుట్‌రీచ్ వర్కర్ ప్రవళిక, సిబ్బంది రాజ్‌కుమార్, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని గట్టికల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు నర్సింహుల రామచంద్రు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మెరుగు సంతోశ్, నాయకులు నర్సింహుల రామ్మూర్తి, పెద్దగోని భిక్షపతి, చెవ్వ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తూర్పుతండాలో..

సంగెం : మండలంలోని తూర్పుతండాకు చెందిన అజ్మీర చందు, నల్లబెల్లికి చెందిన మామిడాల వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న సోమవారం పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ రాజు, చిర్రబాబు, బానోత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ

పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయంలో నేడు (మంగళవారం) సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు చేపట్టిన పనులను తనిఖీ చేయనున్నట్టు తెలిపారు.

రాయపర్తికి..

రాయపర్తి : పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మండల కేంద్రానికి నేడు (మంగళవారం) రానున్నట్టు తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో తలపెట్టిన కార్యక్రమానికి అధికారులు, లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.